రాగం: శ్రీరంజని

తాళం: ఆది

పొలితి జవ్వనమున బూవకపూచే
యెలమి నిందుకు మనమేమి సేసేదే

1. పతిచింతాలతలలో సంపెంగపూవులు పూచె
మతివిరహపుమేన మల్లెలు పూచె
అతనుని తలపోత నడవిజాజులు పూచె
హితవు తెలియదిక నేమి సేసేదే

2. మగువరతులలోన మంకెనపువ్వులు పూచె
మొగి గొనగోళ్ళనే మొగలి పూచె
పొగరు శ్రీవేంకటేశు పొందుల గప్రము పూచె
ఇగురు బోండ్లమిక నేమిసేసేదె